# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




పాలకుర్తి సాగునీటి పనులను వేగవంతం : యశస్విని రెడ్డి | 2

సంపుటి : 01 | సంచిక : 280 | వరంగల్ | బుధవారం, 12 ఆగస్టు 2026 | పేజీలు : 02

# విద్యా ప్రమాణాల పెంపై ప్రత్యేక దృష్టి

- **ప్రవేశాలు పెరిగిన బడులకు అవసరమైన మేర ఉపాధ్యాయుల సర్దుబాటు**
- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, పాలకుర్తి వాణి :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రవేశాలు పెరిగిన పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పాఠశాలల తనిఖీలు, తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు ఉండేలా వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య అవసరానికి మించి ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి, అవసరమైన మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలి


**రఘునాథపల్లి, పాలకుర్తి వాణి :** మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, ఏకరూప దుస్తుల పంపిణీ, పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజన నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, పాఠ్యాంశాలపై వారి అవగాహనను పరిశీలించారు. 5వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అని హెడ్ మాస్టర్‌ను అడుగగా, 13 మంది విద్యార్థులు ఉన్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా పాఠశాలలో మొత్తం 45 మంది విద్యార్థులు ఉన్నట్లు హెడ్ మాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.





WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# కొట్టం బిల్లుల మంజూరిలో చేతివాటం!

## చెక్కులు ఇవ్వకపోవడంపై లబ్ధిదారుల లబోదిబో..

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పశువుల పాక కొట్టం నిర్మాణ బిల్లుల మంజూరి, చెక్కుల సంతకాల విషయంలో కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పైసలతోనే పనిచేసేలా ప్రవర్తిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పాలకుర్తి మండల రైతులకు పశువుల కొట్టాలు మంజూరయ్యాయి. వివిధ దశల్లో నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయా పనుల పరిశీలకు వెళ్లిన అధికారులు, సిబ్బంది ప్రతిసారి చేతివాటం చూపుతున్నారు. అయితే ప్రారంభం నుంచి ఎండింగ్ వరకు వివిధ రూపాల్లో సిబ్బంది, పాలకులు చేతివాటం చూపుతున్నారని లబ్ధిదారులు, రైతులు వాపోతున్నారు. ఒక్కో కొట్టానికి సుమారు రూ. 20 వేల వరకు ఇవ్వాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇది ఏంటని ప్రశ్నిస్తే తమకు ఖర్చులకు కావాలని అడుగుతున్నారని చెబుతున్నారు. ఒక్కో కొట్టానికి సుమారు 70 వేల వరకు వస్తుండగా అందరూ ఇలా ఖర్చుల రూపంలో తీసుకోవడంతో వాళ్లు లబోదిభో మంటున్నారు. ఇలాంటి విధానానికి సిబ్బంది స్వస్తి చెప్పాలని లేకపోతే తర్వాత ఇతరాత్రా లేనిపోని పరిణామాలు చోటు చూసుకునే అవకాశాలు ఉన్నాయని సూచిస్తున్నారు.

# ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల ఫోటో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. అధ్యక్షులుగా గుడికందుల నరేష్(నాని ), ఉపాధ్యక్షులుగా వర్ధమాన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని ప్రదీప్ కుమార్, కోశాధికారిగా అక్కల రమణ శ్రీ, కుటుంబ భరోసా కన్వీనర్ గా గజ్జి రాజు, గౌరవ అధ్యక్షులుగా రాపోలు రాము, కార్యవర్గ సభ్యులుగా కున్సోత్ శేఖర్, కొత్తూరి మధు, చెన్నబోయిన అశోక్ , ఉప్పునుతుల స్వామి, మార్గం సతీశ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ.. నా గెలుపుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఫోటో గ్రాఫర్ల సంగం అభివృద్ధి కి అన్ని వేళలా కృషి చేస్తానని తెలిపారు. మండల ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# పాలకుర్తి సాగునీటి పనులను వేగవంతం

- చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తి చేయండి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**హనుమకొండ, పాలకుర్తి వాణి:** హనుమకొండ చింతగట్టులోని CE వరంగల్ ఇరిగేషన్ కార్యాలయంలో జే.చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (JCRDLIS) పై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే లతో ENC ఓ.వి. రమేష్ బాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహచర ఎమ్మెల్యేలతో పాటు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలు, దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గానికి ఎంతో కీలకమైన పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి వసతి మరింత మెరుగుపడి, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండా సమీపంలో కాలువ క్లియరెన్స్ లేకపోవడంతో రైతులకు సాగునీరు అందడం లేదని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి కాలువలో ఉన్న అడ్డంకులను తొలగించి, రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# 14న తెలంగాణ కేబినెట్ సమావేశం



**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** ఈ నెల 14న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మంత్రివర్గ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనాపరమైన కీలక నిర్ణయాలపై కేబినెట్ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341